సోమవారం, ఏప్రిల్ 08, 2024
4 PM
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
Smart Edition

## జల్సాలకు అలవాటు పడి..

- కరెంటు మోటార్ల దొంగతనాలు
- మూడు లక్షల విలువ గల 20 కరెంటు మోటార్లను స్వాధీనం
- పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ
- ఇప్పటివరకు 16 కేసులు వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు



2

Phone Tapping Case

### ఫోన్ ట్యాపింగ్ సెంటర్లు

# గుట్టురట్టు..!

పోలీసుల దర్యాప్తు వేగవంతం..
జూబ్లీహిల్స్‌లోనూ ట్యాపింగ్ సెంటర్!
ట్యాపింగ్‌ను అడ్డం పెట్టుకుని సెటిల్మెంట్లు, బెదిరింపు!
పోలీస్ అదుపులో నలుగురు కానిస్టేబుల్స్!
మహిళలను కూడా వదల్లేదు...!

**పోలీసుల దర్యాప్తు వేగవంతం..**

హైదరాబాద్, ఏప్రిల్ 8: ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసుల దర్యాప్తు వేగవంతం అయ్యింది. నల్లగొండ, హైదరాబాద్‌లలో రెండు చోట్ల ఫోన్ ట్యాపింగ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. వరంగల్ దగ్గర పర్వతగిరి, సిరిసిల్ల, ఖమ్మంలో ఒక్కో చోట ట్యాపింగ్ సెంటర్ల ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఇప్పటి వరకు మొత్తం 7 ఫోన్ ట్యాపింగ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు ఖాకీలు కనుకొగన్నారు. నల్లగొండ విటీ కాలనీలో నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల మానిటరింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేశారు. అలాగే ఖమ్మం జిల్లా కోసం నేలకొండపల్లి మామిడి తోటలోని గెస్ట్ హౌజ్‌లో ట్యాపింగ్ సెంటర్‌ను పెట్టారు.

హైదరాబాద్ ఎస్ఐబీ ఆఫీస్‌తో పాటు జూబ్లీహిల్స్‌లోనూ ట్యాపింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. వరంగల్, సిరిసిల్ల లో సైతం ట్యాపింగ్ సెంటర్స్ ఏర్పాటు చేశారని పోలీసులు గుర్తించారు. కానిస్టేబుల్ నుంచి డీసీపీ స్థాయి వరకు ట్యాపింగ్‌ను అడ్డం పెట్టుకుని సెటిల్మెంట్లు, బెదిరింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. నేతల కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు బయటపడింది. ఈ కేసుకు సంబంధించి పోలీస్ అదుపులో నలుగురు కానిస్టేబుల్స్ ఉన్నారు. అలాగే పలువురు నేతలకు నోటీసులు ఇచ్చి విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**మహిళలను కూడా వదల్లేదు..!**

02



## పేలిన కారు టైర్!

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో పర్యటించబోతున్నారు. హైదరాబాద్ నుంచి కొడంగల్ వెళ్తుండగా మార్గమధ్యలో సీఎం కాన్వాయ్‌లోని ఓ కారు టైర్ ఒక్కసారిగా పేలిపోయింది. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. డ్రైవర్ అప్రమత్తతతో పెనుప్రమాదం తప్పినట్లయ్యింది. మరోవైపు.. సీఎం భద్రతా సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు. వెంటనే ఆ టైరును రిపేరు చేయడానికి స్థానికంగా ఉన్న మెకానిక్‌ను సిబ్బంది పిలిపించారు. ఈ ఘటన జరిగాక ఈ ఒక్క కారు తప్ప మిగిలిన వాహనాలతో రేవంత్ కొడంగల్‌కు చేరుకున్నారు.



### లిక్కర్ కేసులో
## కవితకు షాక్..

ఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మధ్యంతర బెయిల్‌పై ఉత్కంఠ వీడింది. నేడు కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును వెలువరించింది. సీబీఐ స్పెషల్ కోర్ట్ జడ్జి కావేరి భవేజా కవితకు బెయిల్ నిరాకరిస్తూ తీర్పును వెలువరించారు. ఏప్రిల్ 4న కవిత బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

### మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు
## రహిల్ అరెస్ట్



హైదరాబాద్: బీఆర్ఎస్ నేత , బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్ ను పోలీసులు అరెస్టు చేశారు. వెంటనే పోలీసులు జడ్జి నివాసంలో హాజరుపరిచారు. ఈనెల 22 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దీంతో రహేల్‌ను చెంచల గూడా జైలుకు తరలించారు. గతేడాది ప్రజాభవన్ వద్ద జరిగిన ప్రమాదంలో రాహిల్ ప్రధాన నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. యాక్సిడెంట్ అనంతరం దుబాయ్ పారిపోవడంతో పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీచేశారు. దుబాయ్ నుంచి తిరిగి ఇండియాకు వస్తుంటే పోలీసులు ఎయిర్‌పోర్టులో అదుపులో తీసుకున్నారు.

ఈ కేసులో రాహిల్‌ను తప్పించేందుకు అప్పటి పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ దుర్గారావు సహకరించినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో 8 మంది అనుమానితులను అరెస్టు చేశారు. విచారణ కొనసాగుతోంది.

### ఆ ప్రచారం
## అంతా ఉత్తిదే..

ఖండించిన ఎమ్మెల్సీ
మీడియాల్లో ప్రచారం అవాస్తవం
ట్యాపింగ్‌తో తనకెలాంటి సంబంధం లేదు

02

హైదరాబాద్, ఏప్రిల్ 8: బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ గెస్ట్‌హౌస్ అడ్డాగా ఫోన్ ట్యాపింగ్ పోలీసు అధికారుల భేటీలు జరిగినట్లు సోషల్ మీడియాలో ఓ వార్త హల్‌చల్ చేస్తోంది. ఈ వార్తపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ స్పందిస్తూ.. తీవ్రంగా ఖండించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తన గురించి సోషల్ మీడియాల్లో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని.. ఫోన్ ట్యాపింగ్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వాళ్లు చేసి..
### నీటి కొరతపై మంత్రి పొంగులేటి ఫైర్

ఖమ్మం జిల్లా, ఏప్రిల్ 8: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం వైరా నియోజకవర్గ కేంద్రంలో మంత్రి పర్యటించారు. పొంగులేటి మాట్లాడుతూ.. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్నదని.. ఆ పరిస్థితుల్లో నీటిని మొత్తం వేస్ట్‌గా దిగువ ప్రాంతాలకు వదిలారన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నీటి కొరత ఏర్పడిందని విమర్శిస్తున్నారని మండిపడ్డారు.



02

# వాళ్లు చేసి.. మమ్మల్ని అంటున్నారు.. నీటి కొరతపై మంత్రి పొంగులేటి ఫైర్

**ఖమ్మం జిల్లా, ఏప్రిల్ 8:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం వైరా నియోజకవర్గ కేంద్రంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్నదని.. ఆ పరిస్థితుల్లో నీటిని మొత్తం వేస్ట్‌గా దిగువ ప్రాంతాలకు వదిలారన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నీటి కొరత ఏర్పడిందని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతులను రెచ్చగొట్టేందుకు సానుభూతి పొందేందుకు కేసీఆర్ నటిస్తున్నారని.. రైతాంగం అర్థం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నీటి కొరత లేకుండా



చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. సాగర్ జలాలతో ఈ ప్రాంత చెరువులు, కుంటలను నింపి త్రాగునీటి ఇబ్బందులను తొలగిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రం తీవ్రంగా దెబ్బ తిన్నదన్నారు. బీఆర్ఎస్ నాయకులు లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. నీటి సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని.. ఇది ఎప్పటికీ జరగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పేదల పక్షపాతి అని.. వారి సంక్షేమం కోసం ఎన్ని విధాలైనా కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడుతుందని వెల్లడించారు. వేసవికాలంలో వర్షాలు పడటం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుపిస్తున్నారన్నారు. వర్షాలు అనేవి ఎన్నికల కంటే ముందే వచ్చాయని.. వచ్చిన నీటిని ఆ ప్రభుత్వమే నదులు పాలు చేసిందని మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# సీఎం రేవంత్ కాన్వాయ్‌లో.. ఒక్కసారిగా పేలిన కారు టైర్!

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో పర్యటించబోతున్నారు. హైదరాబాద్ నుంచి కొడంగల్ వెళ్తుండగా మార్గమధ్యలో సీఎం కాన్వాయ్‌లోని ఓ కారు టైర్ ఒక్కసారిగా పేలిపోయింది. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. డ్రైవర్ అప్రమత్తతతో పెనుప్రమాదం తప్పినట్లయ్యింది. మరోవైపు.. సీఎం భద్రతా సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు. వెంటనే ఆ టైరును రిపేరు చేయడానికి స్థానికంగా ఉన్న మెకానిక్‌ను సిబ్బంది పిలిపించారు. ఈ ఘటన జరిగాక ఈ ఒక్క కారు తప్ప మిగిలిన వాహనాలతో రేవంత్ కొడంగల్‌కు చేరుకున్నారు. కొద్దిసేపటి క్రితమే కొడంగల్ పట్టణంలోని తన నివాసానికి ముఖ్యమంత్రి చేరుకున్నారు. స్థానిక నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి రేవంత్‌కు ఘన స్వాగతం పలికారు.

**టార్గెట్ గెలుపు!**

మండలాలవారీగా కాంగ్రెస్ నాయకులతో సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమీక్షకు వివిధ మండలాల సమన్వయ కమిటీ నాయకులు హాజరయ్యారు. అనంతరం పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో కూడా సీఎం సమీక్ష నిర్వహించబోతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని రేవంత్ దిశానిర్దేశం చేయనున్నారు. ఇదిలా ఉంటే.. మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్ని స్వామి



వారికి సీఎం పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.

### వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కోసం

# కేసీఆర్ కసరత్తు



**హైదరాబాద్:** వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కోసం పార్టీ అధినేత కేసీఆర్ కసరత్తు నిర్వహిస్తున్నారు. తొలుత వరంగల్ ఎంపీ టికెట్‌ను కడియం కావ్యకు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే ఆమె కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుని.. ఆ పార్టీ తరుపున వరంగల్ నుంచి పోటీ చేస్తున్నారు. కడియం కావ్య పార్టీ మారడంతో మరో అభ్యర్థి కోసం బీఆర్ఎస్ పార్టీ తర్జన భర్జన పడుతోంది. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని నేతల అభిప్రా యాలను కేసీఆర్ తీసుకుంటున్నారు. అధిష్టానం పరిశీలనలో డాక్టర్ పుల్లా శ్రీనివాస్, డాక్టర్ సుధీర్ పేర్లున్నాయి. కేయూలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పుల్లా శ్రీనివాస్ పనిచేస్తున్నారు. డాక్టర్ సుధీర్ వచ్చేసి ప్రస్తుతం హన్మకొండ జడ్పీ చైర్మన్‌గా ఉన్నాడు. ఉద్యమ కాలం నుంచి సుధీర్ పార్టీలోనే కొనసాగుతున్నారు. పుల్లా శ్రీనివాస్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాస్యం వినయ్ భాస్కర్ సపోర్ట్ చేస్తున్నారు. అధినేత ఆదేశాలతో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని నియోజక వర్గాల ఇన్‌చార్జిలు ఈరోజు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వరంగల్ ఇన్‌చార్జిలతో పల్లా రాజేశ్వర్ రెడ్డి సమావేశం నిర్వహిస్తున్నారు. సమావేశం అనంతరం పార్టీ అధినేత కేసీఆర్‌కు నేతలు నివేదిక ఇవ్వనున్నారు. ఈ నివేదిక ఆధారంగా రేపు వరంగల్ అభ్యర్థిని కేసీఆర్ ప్రకటించే అవకాశం ఉంది.

## తిరుగుడు పంటపై సీఎంకు హరీష్ లేఖ



హైదరాబాద్, ఏప్రిల్ 8: పొద్దు తిరుగుడు పంటకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. పొద్దు తిరుగుడు పంటను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 20,829 ఎకరాల్లో ఈసారి రైతులు పొద్దు తిరుగుడు పువ్వు పంట పండిం చారని.. ఈ పంటకు మార్కెట్లో కనీస మద్దతు ధర లభించడం లేదని తాను ఈ ఏడాది ఫిబ్రవరి 22న ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించి 6,760 మద్దతు ధర చెల్లించి పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. దాని ప్రకారమే మార్కెట్లలో కొనుగోళ్లు ప్రారంభమయ్యాయన్నారు. అయితే రైతుల నుంచి వచ్చిన మొత్తం దిగుబడిని కొనుగోలు చేయలేదని వెల్లడించారు. కేవలం కేంద్ర ప్రభుత్వం తన వాటాగా సేకరించాలనుకున్న మేరకే కొనుగోలు చేశారన్నారు. మిగతా పంటను ప్రస్తుతం కొనుగోలు చేయడం లేదని తెలిపారు. రాష్ట్రంలో 1,65,800 క్వింటాళ్ల పొద్దు తిరుగుడు పంట దిగుబడి వస్తుందని తెలిపారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం తన నిధులతో కేవలం 37,300 క్వింటాళ్లు మాత్రమే కొనడానికి అంగీకరించిందన్నా. మొత్తం పంటలో కేవలం 25 శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. మిగతా 75 శాతం పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. కనీస మద్దతు ధర 6,760 చెల్లించి పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తరుపున కొనుగోలు చేయాల్సిన వాటా గురించి మౌనంగా ఉండడం రైతులను వంచించడమే అవుతుందని హరీష్‌రావు లేఖలో పేర్కొన్నారు

# ఆ ప్రచారం అంతా ఉత్తిదే..

**హైదరాబాద్, ఏప్రిల్ 8:** బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ గెస్ట్‌హౌస్ అడ్డాగా ఫోన్ ట్యాపింగ్ పోలీసు అధికారుల భేటీలు జరిగినట్లు సోషల్ మీడియాలో ఓ వార్త హల్‌చల్ చేస్తోంది. ఈ వార్తపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ స్పందిస్తూ.. తీవ్రంగా ఖండించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తన గురించి సోషల్ మీడియాల్లో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని.. ఫోన్ ట్యాపింగ్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు. "నా గెస్ట్ హౌస్‌లో ఎలాంటి తనిఖీలు జరగలేదు. సోషల్ మీడియాలో వస్తున్నది తప్పు. నా గెస్ట్ హౌస్‌లో, నా ఇంట్లో ఎలాంటి పోలీస్ తనిఖీలు జరగలేదు. కుట్ర పూరితంగా నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి ప్రచారం చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. పోలీసులకు కూడా ఫిర్యాదు చేయనున్నాం" అని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ పేర్కొన్నారు.

**ప్రచారం ఇదే...**

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ గెస్ట్ హౌస్‌లో పోలీసులు తనిఖీలు నిర్వహించారంటూ ఓ వార్త ప్రచారంలోకి వచ్చింది. నవీన్ గెస్ట్ హౌస్ అడ్డాగా ఫోన్ ట్యాపింగ్.. పోలీసు అధికారుల భేటీలు జరిగాయని.. ప్రతిపక్ష పార్టీల నేతల టార్గెట్ స్కెచ్ గీసినట్లు సమాచారం. ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రణీత్ రావు, భుజం గరావు, తిరుపతన్న, రాధాకిషన్ రావుతో గెస్ట్ హౌస్‌పై స్టేట్మెంట్లు రికార్డు చేశారని.. గెస్ట్ హౌస్‌లో భుజంగరావు కీలక వ్యవహారాలు నడిపినట్లు విచారణలో బయటపడినట్లుగా వార్త ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది .

# జల్సాలకు అలవాటు పడి..

- కరెంటు మోటార్ల దొంగతనాలు
- మూడు లక్షల విలువ గల 20 కరెంటు మోటార్లను స్వాధీనం
- పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ
- ఇప్పటివరకు 16 కేసులు వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 8 (నినాదం న్యూస్):** జల్సాలకు అలవాటు పడి కరెంటు మోటార్ల దొంగతనం చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని 20 కరెంటు మోటార్లను,టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నా మని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ స్పష్టం చేశారు.ఈ మేరకు మండ ల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఏసీపి విలేక రుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో దొంగతనం వివ రాలు వెల్లడించారు.పెద్దప ల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మం డలం కొత్తపల్లి మిర్జంపేట గ్రామ నివాసి గోపు సంపత్ అనే వ్యక్తి సుతారి పనిచేస్తూ జీవనం సాగిస్తూ, జల్సాలకు అలవాటు దుబారా ఖర్చు చేస్తూ వివిధ దొంగతనాలకు అలవాటు పడ్డాడని,గతంలో ఇతనిపై 16 కేసులు వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు అ య్యాయని వెల్లడించారు. ఆదివారం మధ్యా హ్నం ఓదేల మండలం గుంపుల మానేరు బ్రిడ్జి సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీ



ని ర్వహిస్తుండగా ఒక వ్యక్తి పోలీసులు చూసి పారి పోతుండగా అనుమానంగా పొత్కపల్లి పోలీ సులు వెంబడించి పట్టుకొని విచారించగా దొంగ తనాలు విషయాలు బయట పడ్డాయని తెలిపారు. ఈ దొంగతనాలు కాల్వ శ్రీరాంపూర్, పొ త్కపల్లి, సుల్తానాబాద్ మానేరు వాగు, ఎస్సా రెస్పీ కాలువ మీద రైతులు కరెంటు మోటార్లు అమర్చి రైతులు పొలాలు సాగు చేసుకుంటారు. ఇది అదనుగా భావించిన సంపత్ రాత్రి వేళల్లో కరెంటు మోటా ర్లను దొంగిలించి,డబ్బులు అవ సరం ఉన్నప్పుడు మోటార్లను జమ్మికుంట వరం గల్ పట్టణాలలో అమ్మేవాడని ఏసిపి తెలిపారు. అదేవిధంగా 20 కరెంటు మోటార్లు మూడు ల క్షల విలువ ఉంటాయని పేర్కొన్నారు. నేరస్తుని చాకచక్యంతో పట్టుకున్న సీఐ సుబ్బారెడ్డి, పొ త్కపల్లి ఎస్ఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ తిరుపతి, హె చ్ సి రత్నాకర్, హెచ్ సి నల్లవెల్లి సుధాకర్, పిసి రాజేందర్ తో పాటు పోలీస్ సిబ్బందిని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

# ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు షాక్..



**ఢిల్లీ :** ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కు మధ్యంతర బెయిల్‌పై ఉత్కంఠ వీడింది. నేడు కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును వెలువరించింది. సీబీఐ స్పెషల్ కోర్ట్ జడ్జి కావేరి భవేజా కవితకు బెయిల్ నిరాకరిస్తూ తీర్పును వెలువరించారు. ఏప్రిల్ 4న కవిత బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకారం.. మహిళగా, ఎమ్మెల్సీగా ఉన్నందున.. ముఖ్యంగా తన చిన్న కుమారుడుకి 11వ తరగతి పరీక్షలు ఉన్నందున ఏప్రిల్ 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత కోరారు. ఈ మధ్యంతర బెయిల్‌ను ఈడీ వ్యతిరేకించింది. అయితే "కవిత చిన్నకొడుకు ఒంటరిగా ఏం లేడు. 22 ఏళ్ల సోదరుడు, ఇతర కుటుం బ సభ్యులు తోడుగా ఉన్నాడు. కవితను ఆమె ముగ్గురు సిస్టర్స్ ములాఖత్ అయ్యారు. అబ్బాయి చూసుకోవాడానికి కుటుంబ సభ్యులు ఉన్నారు. పరీక్షలు ఉన్నాయని మధ్యంతర బెయిల్ అడుగుతున్నారు, కానీ పరీక్షల్లో కొన్ని ఇప్పటికే అయిపోయాయి. కవిత కుమారుడికి ఎగ్జామ్ యాంగ్జైటీ ఉందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు ఇవ్వలేదు" అని ఈడీ తరపు న్యాయవాది తెలిపారు.

**కవితకు బెయిల్ ఇవ్వడం కేసు దర్యాప్తునకు ఆటంకం...**

"కవితకు వ్యతిరేకంగా ఆధారాలు ఉన్నాయి. లిక్కర్ కేసు ప్లాన్ చేసింది కవిత. కవిత మొబైల్ ఫోన్లను మార్చారు. ఆధారాలు ధ్వంసం చేశారు. ఫోన్లలో సమాచారాన్ని డిలీట్ చేశారు. 9 ఫోన్లలో డేటా డిలీట్ చేశారు. మొత్తం 10 ఫోన్లను ఫోరెన్సిక్ లాబ్‌కు పంపాం. 9 ఫోన్లను ఫార్మాట్ చేశా రు. లిక్కర్ కేసులో కవిత పాత్రపై దర్యాప్తు కొనసాగుతుంది. కవిత బ్యాంకు ఖాతాలు, ఐటీఆర్ వివరాలు,కుటుంబ వ్యాపార వివరాలు ఇవ్వలేదు. ఫోరెన్సిక్ లాబ్ డేటా ప్రకారం 4 ఫోన్లు ఫార్మాట్ చేయబడ్డాయి. ఈ కేసులో వందల కొద్దీ డిజిటల్ పరికరాల్లో డేటా డిలీట్ చేయబడింది. కేసు దర్యాప్తు కీలక దశలో ఉంది.. ఈ సమయంలో కవితకు బెయిల్ ఇవ్వడం కేసు దర్యాప్తుకు ఆటంకం కలుగుతుంది. లిక్కర్ వ్యాపారంలో కవిత వాటా 33 శాతం. మాగుంట రాఘవరెడ్డి వాటా 33 శాతం. దినేష్ అరోరా అప్రూవర్ మారాకా అన్ని విషయాలు చెప్పాడు. వంద కోట్ల రూపాయలు కవిత ఆలోచన మేరకే ఆమ్ ఆద్మీ పార్టీకి ముడుపుల రూపంలో ఇచ్చారు. బుచ్చిబాబు ఫోన్ నుంచి డేటా రికవరీ చేశాము. ఆ డేటా ఆధారంగా కవితను విచారించాము. అరుణ్ పిళ్ళైతో కవితను విచారించాము. అప్రూవల్‌గా మారిన వ్యక్తిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దంటూ కవిత బెదిరించారు" అని న్యాయవాది జోయబ్ హొస్సేన్ వెల్లడించారు. కవితకు వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలను జడ్జికి సమర్పించారు. అలాగే కవితకు బెయిల్ ఇవ్వాలన్న వాదనను తిరస్కరించాలని కోర్టును ఈడీ తరపు న్యాయవాది జోయబ్ హొస్సేన్ కోరారు. ఈడీ వాదనతో ఏకీభవించిన ధర్మాసనం కవితకు బెయిల్‌ను నిరాకరించింది.




**బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ లోక్‌సభ ఎన్నికల వేళ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. తాను బీఫ్ కానీ రెడ్ మీట్ కానీ తినను అని నేను ఒక గర్వించే హిందువునని ఇలాంటి రూమర్స్ నా మీద వ్యాప్తి చేయకండి అంటూ కంగనా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. అయితే ఈ వ్యాఖ్యలపై కొందరూ నెటిజన్లు అమెకు సపోర్ట్ చేస్తుండగా.. మరికొందరూ ఆమెకు వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారు.**

## మహిళలను కూడా వదల్లేదు...

మరోవైపు విపక్ష నేతల కదలికలను గుర్తించడం వంటివే కాదు.. ఈ ఫోన్ ట్యాపింగ్‌తో మహిళలను కూడా పోలీసులు వేధించారని అధికారుల విచారణలో తేలింది. ఈ క్రమంలోనే నల్లగొండ జిల్లాకి చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు అరెస్ట్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా 40 మంది మహిళలను లైంగికంగా వేధించారు. ట్యాపింగ్‌లో ఓ కానిస్టేబుల్ నిర్వాకం అధికారుల విచారణతో వెలుగులోకి వచ్చింది. కొందరి డేటా సేకరించి వ్యక్తిగత జీవితాలను కూడా సదరు కానిస్టేబుళ్లు టార్గెట్ చేశారట. నల్లగొండలోని హైదరాబాద్ రోడ్డులో వార్ రూమ్‌లు ఏర్పాటు చేశారట.

మిల్లర్లు, స్మగ్లర్లు, పేకాట నిర్వాహకుల నుంచి ఓ కానిస్టేబుల్ భారీ వసూళ్లకు పాల్పడ్డాడు. రౌడీ షీటర్లతో చేతులు కలిపి ఓ పోలీస్ అధికారి సెటిల్‌మెంట్లు చేయడం జరిగింది. మునుగోడు ఉప ఎన్నిక సమయంలోనూ విపక్ష నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేశారు. ఆ తరువాత ఎమ్మెల్యే కొనుగోళ్ల కేసు వ్యవహారాన్ని సైతం తెలుసుకున్నది ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ద్వారానే అని పోలీసుల విచారణలో తేలింది. ఎమ్మెల్యే కొనుగోళ్ల వ్యవహారాన్ని ముందే తెలుసుకుని పోలీస్ ఉన్నతాధికారి స్టీఫెన్ రవీంద్ర ద్వారా వ్యవహారం మొత్తం నడిపించారట. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన గుట్టంతా టాస్క్ ఫోర్స్ అధికారి రాధాకిషన్ రావు విప్పుతున్నారు. ఉన్నతాధికారి చెప్పినట్లే చేశానని విచారణలో తెలిపారు. ఈ వ్యవహారంలో అప్పటి అధికార పార్టీ నాయకుల చుట్టూ ఉచ్చు బిగుసుకుంటోంది


### ఇష్టం లేని పెళ్లి చేసుకుందని..

## తండ్రి చేసిన పని చూస్తే షాక్ అవుతారు



సిరిసిల్ల: తల్లిదండ్రులు బిడ్డల క్షేమం కోసం అనేక త్యాగాలు చేస్తారు. వారి చదువుల నుంచి వివాహం వరకు బాగోగులు చూసుకునేది తల్లిదండ్రులే. అయితే కొన్నిసార్లు బిడ్డలు చేసే పనులు వారికి ఆగ్రహం తెప్పిస్తాయి. ఆ కోపాన్ని కొందరు బయటపెడతారు. మరికొందరు లోలోపలే దాచుకుని కుంగిపోతారు. అయితే ఓ దగ్గర కుమార్తె.. ఇష్టం లేని పెళ్లి చేసుకుందని పేరెంట్స్ వినూత్నంగా నిరసన తెలిపారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన చిలువేరి మురళి కుమార్తె అనూష ఓ అబ్బాయిని ప్రేమించింది. వారి ప్రేమను అనూష తల్లిదండ్రులు అంగీకరించలేదు. దీంతో ప్రియుడితో కలిసి ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించింది. అలా బయటకి వెళ్లి ఇరువురు వివాహం చేసుకున్నారు. ఇది తెలుసుకున్న తల్లిదండ్రులు షాక్ కి గురయ్యారు. కుమార్తెతో తమ బంధం తెగిపోయిందని చెబుతూ.. ఆమె మరణ ఫ్లెక్సీని కట్టించారు. ఫ్లెక్సీ ముందు ఏడుస్తూ నిరసన తెలిపారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశం అయింది

## రాష్ట్రంలో ఆర్‌బీ ట్యాక్స్ నడుస్తోంది: మహేశ్వరరెడ్డి



హైదరాబాద్: రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై బీజేపీ శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వరరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఆర్‌బీ టాక్స్ నడుస్తోందని ఆరోపించారు. ఆర్ .. అంటే రాహుల్ , రేవంత్ రెడ్డి టాక్స్ ..బీ .. అంటే భట్టి విక్రమార్క టాక్స్ అంటూ ఆయన కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఒకరికి ఒకరు మాట్లాడుకునే ఆర్‌బీ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని అన్నారు. టోల్ గేట్‌లో వసూలు చేసినట్లుగా.. కాంట్రాక్టర్ల నుంచి ట్యాక్స్ వసూలు చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి రాగానే రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ నుంచి తప్పించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని, రైతుబంధు కూడా ఇవ్వకపోవడం అన్యాయమని మహేశ్వరరెడ్డి అన్నారు.13 వారాల్లో వారానికి వెయ్యి కోట్ల చొప్పున..13 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చారన్నారు. మరో రూ. 4 వేల కోట్ల బాండ్ల ద్వారా అప్పులు తెచ్చారన్నారు. అడ్డగోలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పులు చేస్తుందని మహేశ్వరరెడ్డి విమర్శించారు.